క్లుప్తంగా

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

పోరుమామిళ్ల : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) పోరుమామిళ్ల మండల నూతన కమిటీని సోమవారం జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, కార్యదర్శి మహేష్ బాబు, జిల్లా నాయకులు జయరామయ్య, చెన్నయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సుధీర్‌కుమార్, అధ్యక్షుడిగా ఈశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్, ఆదిత్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా సత్యనారాయణ, సభ్యులుగా గంగయ్య, విజయరావు, శ్రీధర్‌గౌడ్, సిద్దయ్య, వెంకటరెడ్డి, సంజీవ్‌కుమార్‌లతో పాటు జిల్లా కౌన్సిలర్లుగా చంద్రశేఖర్, చెన్నయ్య, రాఘవేంద్ర, కృష్ణయ్య, ఖాజా నాయబ్‌రసూల్, గౌస్‌లను ఎన్నుకున్నారు.

చే గువేరాకు ఘన నివాళి



చే గువేరాకు నివాళి అర్పిస్తున్న డీవైఎఫ్‌ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీవిద్య జూనియర్ కాలేజీలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చే గువేరా వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. చే గువేరా స్ఫూర్తితో రాష్ట్ర విభజన హామీల అమలుకు యువత పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత



నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్ : రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై కోలుకుంటున్న పెద్దిరాజుపల్లె గ్రామానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తి కుటుంబానికి సోమవారం జయశాలి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఆలిండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ కడప జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో రూ.12 వేలు నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. స్థానిక ఏఐటీటీసీ బద్వేలు శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీటీసీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాజేంద్ర, విద్యాసాగర్, సిద్దయ్య, విజయరాణి, దొరసానమ్మ, మార్గరీటా, గోపాలమ్మ, పవిత్ర, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

గోపవరం : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం బద్వేలు పట్టణంలోని సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాలలో కన్వీనర్ చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన రీజియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. మండలశాఖ అధ్యక్షుడిగా గొంటుముక్కల గోవిందు, ప్రధాన కార్యదర్శిగా మేకల మునెయ్య, ఆర్థిక కార్యదర్శిగా శివకుమార్‌లు ఎన్నికయ్యారు. జిల్లా ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్యలు నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే మహిళా ఉపాధ్యక్షులు, కార్యదర్శులుగా పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

సర్వర్ సమస్యను పరిష్కరించండి

బద్వేలు అర్బన్ : రేషన్ పంపిణీలో ఈ–పాస్ యంత్రాలకు ఏర్పడిన సర్వర్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎండీయూ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ ఆకుల వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి నరసింహులు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ–పాస్ యంత్రాలకు సర్వర్ పనిచేయకపోవడంతో లబ్ధిదారుల నుంచి వేలిముద్రలు తీసుకోవడానికి ఇబ్బందులు వస్తుండటంతో పంపిణీ ఆలస్యమవుతోందని అన్నారు. కార్యక్రమంలో ఎండీయూ ఆపరేటర్స్ అసోసియేషన్ నాయకులు సురేంద్ర, నరసింహులు పాల్గొన్నారు.

చాపాడు తహసీల్దార్‌గా లక్ష్మీదేవి



చాపాడు : మండల తహసీల్దార్‌గా లక్ష్మీదేవి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సుభానిని కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేసిన విషయం తెలిసిందే. లక్ష్మీదేవి ప్రస్తుతం సిద్దవటం తహసీల్దార్‌గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో చాపాడులో సీనియర్ అసిస్టెంట్‌గా కూడా ఆమె పనిచేశారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



కాశినాయన: వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు



బద్వేలు అర్బన్: మందులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్



రాజుపాళెం : రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



ప్రొద్దుటూరు క్రైం:ఆరోగ్య సురక్ష బ్యాగ్‌ను అందజేస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్ : ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద అనారోగ్యం బారినపడి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రూ.2500 విలువ చేసే వివిధ రకాల రక్తపరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మందులు పంపిణీ చేశారు.

కాశినాయన మండలంలో..

కాశినాయన : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో పాల్గొని వైద్య పరీక్షలను వినియోగించుకోవాలని ఎంపీడీఓ మైథిలి అన్నారు. సోమవారం మండలంలోని సావిశెట్టిపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, తహసీల్దారు రామచంద్రుడు, ఈఓపీఆర్డీ ముజఫర్ రహీమ్, సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ ఓబులేశ్వరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రాజుపాళెం : ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ పోలా వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గాదెగూడూరు గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక వైద్యులచే చికిత్స అందించి మందులను పంపిణీ చేస్తోందని చెప్పారు. అక్కడికి వచ్చిన రోగులకు వైద్యులు మంజుల, నిఖిల, నజీర్ పరీక్షించి వైద్య సేవలు అందించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్రకుమార్, తహసీల్దార్ ఇందిరారాణి, ఎంపీడీఓ వెంకటరెడ్డి, ఈఓపీఆర్డీ షాకీర్ అలీఖాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సురక్ష సేవలను సద్వినియోగం చేసుకోండి

బి.కోడూరు : జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మేకవారిపల్లె గ్రామ సచివాలయ ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, వైస్ సర్పంచ్ శివారెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌రావు, తహసీల్దారు విద్యాసాగర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణ, వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్, పంచాయతీ కార్యదర్శులు మాబురెడ్డి, సుజన, వీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

447 మందికి వైద్య పరీక్షలు

ప్రొద్దుటూరు క్రైం : మండలంలోని కామనూరు పీహెచ్‌సీ పరిధిలో ఉన్న పెద్ద శెట్టిపల్లె రెండవ సచివాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 447 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. తహసీల్దార్ నజీర్ అహ్మద్, మండల స్పెషల్ ఆఫీసర్ వై.సురేష్‌రెడ్డిలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైద్యులు శ్రీనివాస్, శ్రీనివాస్‌నాయక్, ఇలయరాణి, నీలిమ, కంటి వైద్యుడు పవన్‌కుమార్‌లు వైద్య పరీక్షలు చేశారు. తీవ్ర సమస్యలున్న నలుగురిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం వారిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రెఫర్ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు జయరామిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సీహెచ్‌ఓ క్రిష్ణమ్మ, హెచ్‌ఈ శోభారాణి, సూపర్‌వైజర్ బీపీ వరప్రసాద్, చంద్రకళ, ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నుపల్లెలో..

కలసపాడు : మండలంలోని చెన్నుపల్లె గ్రామ సచివాలయ ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ మురళీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదలపాలిట పెన్నిధి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అనంతరం వైద్య శిబిరంలో 406 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 11 మందికి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్‌బీ, వైద్యాధికారులు డాక్టర్ శైలజ, డాక్టర్ సాయితేజ, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న అర్బన్ సీఐ యుగంధర్

బద్వేలు అర్బన్ : ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే ఆటోడ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ పి.యుగంధర్ పేర్కొన్నారు. స్థానిక అర్బన్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని తెలియజేశారు. ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్ సీటు పక్కన అదనపు సీట్లు ఏర్పాటు చేసినా, ఆటోలో సౌండ్ సిస్టం ఏర్పాటు చేసినా సంబంధిత ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఇన్స్యూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని కోరారు. త్వరలోనే పోలీసుశాఖ తరపున ఆటోలకు నెంబర్లు కేటాయిస్తామని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుళ్లు ఓబులేసు, కోటేశ్వర్‌రావు, హోంగార్డు వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు నాగేంద్ర, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత మందులు విక్రయిస్తే చర్యలు



ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ నాగరాజ

గోపవరం : నిషేధిత కలుపు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ దుకాణదారులను హెచ్చరించారు. సోమవారం మండలంలోని ధనలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న స్టాకును పరిశీలించారు. నాణ్యమైన పురుగు మందులు మాత్రమే ఎమ్మార్పీ ధరలకు మించకుండా రైతులకు విక్రయించాలని సూచించారు. పురుగు మందులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. పురుగు మందులు అవసరమైన రైతులు తెగులు వ్యాపించిన పంటను వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చి వారు సిఫార్సు చేసిన మందులను వాడాలన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలం



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుగుణ

బి.కోడూరు : ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం కలిగిన ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణ తెలిపారు. సోమవారం మండలంలోని మేకవారిపల్లె సచివాలయంలో అంగన్‌వాడీ సిబ్బందితో బాలింతలు, గర్భిణులు, వలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పూర్వం మన పెద్దలు రాగులు, సజ్జలు, కొర్రలు, ఉలవలు తదితర పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన వారు ఆరోగ్యంగా ఉండేవారన్నారు. అందరూ పౌష్టికాహారంపై దృష్టి సారించి ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి వినతి



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం నాయకులు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్య పరిష్కారానికి కృషిచేయాలని ఏపీ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా. శ్రీకాంత్‌రెడ్డి, డా. ఆర్. నీలయ్య కోరారు. సోమవారం వైవీయూలో వీసీ ఆచార్య చింతా సుధాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధ్యాపకుల మూల్యాంకన వేతనాలను పెంచాల్సి ఉన్నప్పటికీ దాదాపు 6 సంవత్సరాలవుతున్నా పెంపుదల నోచుకోలేదన్నారు. మూల్యాంకనానికి సంబంధించి అధ్యాపకుల సీనియారిటీ జాబితాను రూపొందించాలని కోరారు. దసరాల సెలవులను ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు పొడిగించాలని కోరారు. జాతీయస్థాయి క్యాంపుల్లో పాల్గొనే ఎన్‌సీసీ కేడెట్స్‌కు హాజరులో మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్థిక కార్యదర్శి డా. పి. రామకృష్ణ పాల్గొన్నారు.

రెగ్యులర్ పీజీటీలుగా పరిగణించాలి

వేంపల్లె: ప్లస్ టు పాఠశాలలో పనిచేస్తున్న పీజీటీలను రెగ్యులర్ చేసి రెండు ఇంక్రిమెంట్లను వెంటనే మంజూరు చేయాలని యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి లక్ష్మిరాజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవిద్యా విధానానికి నష్టాన్ని చేకూర్చే జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల్ని కాపాడే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. గత ఆరేళ్ల నుంచి పర్మినెంట్ ఉద్యోగాలు భర్తీ చేయలేదని, వెంటనే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు.

జనరల్ బోగీలను పెంచాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దస్తగిరి పేర్కొన్నారు. సోమవారం ఈమేరకు కడప రైల్వే స్టేషన్ మేనేజర్ శేఖర్ కుమార్‌కు ఏఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ జనరల్ బోగీలు ప్రతి రైలుకు రెండు మాత్రమే ఉండటంతో పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

పోరుమామిళ్ల : మండల పరిధి వాసుదేవాపురం సమీపంలోని చెరువు దగ్గర సోమవారం కోడిపందెం ఆడుతున్న 8 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.6100 నగదు, 3 కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దాడుల్లో ఏఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యల పరిష్కారానికి నేడు, రేపు ఆందోళన

ప్రొద్దుటూరు : జిల్లాలోని వీఓఏల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 10, 11 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. సోమవారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వీఓఏల మూడేళ్ల కాలపరిమితిని రద్దు చేయాలని, రూ.10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. 5జీ మొబైల్స్ ప్రభుత్వం ఇవ్వాలని, వలంటీర్ ఐడీతో కాకుండా వీఓఏ ఐడీద్వారా పని చేయించి వేతనాలు చెల్లించాలని కోరారు.

ప్రత్యేక రాయలసీమ రాష్ట్రంతోనే నికర జలాలు సాధ్యం

ప్రొద్దుటూరు : ప్రత్యేక రాయలసీమ రాష్ట్రంతోనే నికర జలాలు సాధ్యమవుతాయని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాక ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి జలాలు కృష్ణా జలాల్లో కలిసినప్పుడు దాదాపు 80 టీఎంసీలు పై రాష్ట్రాలకు చెందుతాయని బ్రిజేష్ ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చిందని తెలిపారు. అప్పట్లో చాలా మంది నాయకులు రాయలసీమకు పోలవరం వల్ల న్యాయం జరగబోతుందని చెప్పారన్నారు. ఇప్పుడు 80 టీఎంసీలలో తెలంగాణకు 45 టీఎంసీలు, మిగతా రాష్ట్రాలకు 55 టీఎంసీలు తీసుకుపోతున్నారని వివరించారు.

నేడు నీటి సరఫరా బంద్

ప్రొద్దుటూరు : పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో మంగళవారం నీటి సరఫరాను బంద్ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రామేశ్వరం హెడ్ వాటర్ వర్క్స్ నుంచి బొల్లవరం రిజర్వాయర్ 1, 2, అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ రిజర్వాయర్, సంజీవయ్యనగర్ రిజర్వాయర్‌కు నీటిని పంపింగ్ లైన్‌కు బొల్లవరం రిజర్వాయర్ 1, 2 వద్ద పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నూతన పంపింగ్ పైపులైన్‌కు అనుసంధాన పనులు జరుగుతున్నాయని వివరించారు. దీని వల్ల పట్టణంలోని బొల్లవరం, బుద్దాయపల్లె, బొకరాపేట, వైఎస్సార్ నగర్, సూపర్ బజార్ రోడ్డు, కాళహస్తయ్య వీధి, హనుమాన్ నగర్, కుమ్మరకొట్టాలు, పఠాన్ కాలేజి, ఎర్రన్నకొట్టాల, సరస్వతి విద్యామందిరం రోడ్డు, కొర్రపాడు రోడ్డు, గోపిరైస్ మిల్ రోడ్డు, గోకుల్ నగర్, శ్రీనివాసనగర్, స్వరాజ్య నగర్, సంజీవయ్యనగర్, కృపానగర్, ఆంధ్ర కేసరి రోడ్డు తదితర ప్రాంతాలకు నీటి సరఫరా ఉండదని తెలిపారు. పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కమిషనర్ కోరారు.

నేడు సోమిరెడ్డిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

బ్రహ్మంగారిమఠం : మండలంలోని సోమిరెడ్డిపల్లె మూడు సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. సంబంధిత అధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ఇంజినీరింగ్ ఫలితాల్లో సీబీఐటీ విద్యార్థుల ప్రతిభ

చాపాడు : జేఎన్‌టీయూఏ వారు విడుదల చేసిన ఇంజినీరింగ్ మూడో ఏడాది రెండో సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక సీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. సీఎస్‌సీ విభాగంలో శ్వేత 91.72 శాతం, భవ్యశ్రీ 89.35, ఈసీఈలో దివ్యాంజలి 88.70, సుష్మ 87, ఈఈఈలో వీరప్రశాంతి 88.49, సాయి దీపక్ 86.98, సివిల్‌లో భువనేశ్వర్ రెడ్డి 80.32, ప్రియాంక 80 శాతం మార్కులు సాధించారని వివరించారు.

సెమిస్టర్ ఫలితాల్లో ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ



సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రొద్దుటూరు కల్చరల్ : జేఎన్‌టీయూఏ బీటెక్ తృతీయ సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. సివిల్ విభాగంలో శిల్ప 85.33, మహ్మద్ 82.44, భరత్ 81.56 శాతం మార్కులు సాధించారు. ట్రిపుల్ ఈలో రాజేష్ 89, లక్ష్మీరంగమ్మ 87.56, జాహ్నవి 86.44, మెకానికల్‌లో మహ్మద్ అక్రమ్ 86.11, మారుతి 77.89, నవీన్ కుమార్‌రెడ్డి 76.89, ట్రిపుల్ ఈలో రితిన్ కళ్యాణి 88.89, యాస్మిన్ 87.67, ఆయేషా 85.67, సీఎస్ఈలో అశ్విని 89.92, మహి 89.29, హేమలత 88.24 శాతం మార్కులు సాధించారు. ఎంబీఏ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ ఫలితాల్లో మహేష్ 75.8, ధరణి 75.6, తస్లీం 75.1 శాతం మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

ప్రతినిధుల సభకు హాజరైన ప్రొద్దుటూరు నేతలు



ప్రతినిధుల సభకు హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రాదరెడ్డి, ఇతర నాయకులు

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం విజయవాడలో పార్టీ ప్రతినిధుల సభ జరిగింది. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వెంట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కాకర్ల నాగేశ్వరెడ్డి, రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, రాజుపాళెం మండల జెడ్పీటీసీ జీరెడ్డి అంజనీకుమారి గోవర్ధన్‌రెడ్డి, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజాంరెడ్డితోపాటు మరికొందరు ప్రతినిధులు హాజరయ్యారు.

నిరుపేద గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న మానవత సభ్యులు

ఎర్రగుంట్ల : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 40 మంది గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేసినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో గర్భిణులకు డాక్టర్ ఎస్.రామాంజనేయరెడ్డి చేతుల మీదుగా పౌష్టికాహారం అందజేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ పద్మావతి, జ్యోత్స్న, మానవత కార్యదర్శి కల్లూరు గంగాధర్‌రెడ్డి, రాజారెడ్డి, తోట శ్రీనివాసరెడ్డి, రామగోవిందరెడ్డి, శ్రీరాములు, సాంబశివారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సుబ్బరాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బహుజన బాంధవుడు కాన్షీరామ్



కాన్షీరామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

బద్వేలు అర్బన్ : బహుజన బాంధవుడు కాన్షీరామ్ అని బహుజన సమాజ్ పార్టీ వైఎస్సార్ జిల్లా ఇన్‌చార్జి సగిలి గుర్రప్ప, జిల్లా అధ్యక్షుడు డి.ఎస్.జయరాంలు పేర్కొన్నారు. బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరామ్ 17వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ఎన్‌జీఓ హోంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బహుజన సమాజాన్ని రాజ్యాధికారం వైపు నడిపించడానికి బోధించు, సమీక్షించు, పోరాడు సిద్ధాంతానికి అనుగుణంగా ప్రజలను ఉద్యమం వైపు నడిపించిన గొప్ప వ్యక్తి కాన్షీరామ్ అని అన్నారు. అంతకుముందు ఆర్అండ్‌బీ బంగ్లా నుండి ఎన్‌జీఓ హోం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలచందర్, మాజీ జిల్లా అధ్యక్షుడు పెంచలయ్య, అసెంబ్లీ కార్యనిర్వాహక కార్యదర్శి రాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు గౌస్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

కాలువలకు నీరు విడుదల చేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



కాలువలకు నీటిని విడుదల చేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు

పులివెందుల రూరల్ : పులివెందుల ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్న లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. అచ్చవెల్లి గ్రామ సమీపంలో సుమారు రూ.90లక్షల పాడా నిధులతో పులివెందుల బ్రాంచ్ కెనాల్ అధికారులు ఎర్రిపల్లె వంకపై ఆనకట్ట నిర్మించారు. ఈ ఆనకట్ట ద్వారా అచ్చవెల్లి, పుట్రాయునిపేట గ్రామాల్లోని 150 ఎకరాలకు కాలువల ద్వారా నీరు సరఫరా అవుతుందని ఆయన అన్నారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం అక్కడ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలువలకు నీటిని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డిలు విడుదల చేశారు. కాలువలకు నీరు విడుదల చేయడం ద్వారా బోర్లలో నీటిశాతం పెరిగి రైతులు పంటలు బాగా పండించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీబీసీ ఈఈ రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, షరీఫ్, రమేష్, పాల్గొన్నారు.